ప్రజల మాట ప్రగతి బాట

# మేడ్చల్ నియోజకవర్గం



మేడ్చల్ పట్టణంలో ప్రచారంలో భాగంగా ఓ ఉల్లిగడ్డ వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ మహేశ్



మేడ్చల్ కలెక్టరేట్ : నాగారం మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కరపత్రాలను అందజేస్తున్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, నాయకులు



మేడ్చల్ కలెక్టరేట్ : బండ్లగూడ 5వ వార్డులో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ సురేఖ భాస్కర్ గౌడ్



మేడ్చల్ పట్టణంలో ప్రచారంచేస్తున్న కౌన్సిలర్ ఉమానాగరాజు, కార్యకర్తలు



పీర్జాదిగూడ 17వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్



కీసరలోని గ్రంథాలయ కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు



జవహర్‌నగర్: హేర్ కటింగ్ షాపులో కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరుతున్న నాయకులు



బోడుప్పల్ 19వ డివిజన్ పరిధిలో బొమ్మక్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రీతిరెడ్డి, పాల్గొన్న మహిళా కార్పొరేటర్లు,మహిళలు



ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని గాయత్రి ఆలయంలో మల్లారెడ్డి మెజార్టీ సాధించాలని కోరుతూ చండీయాగం చేస్తున్న భద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

# ప్రచారంలో గులాబీ జోరు

- విస్తృతంగా ఇంటింటికీ శ్రేణుల ప్రచారం
- ప్రజల నుంచి అపూర్వ స్పందన



ఘట్‌కేసర్ రూరల్: చౌదరిగూడలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పిల్లలను అప్యాయతగా పలుకరిస్తున్న మంత్రి మల్లారెడ్డి



శామీర్‌పేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**పీర్జాదిగూడ, నవంబర్9:** మేడ్చల్ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి చామకూర మల్లారెడ్డి గెలుపును కోరుతూ పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గాడ్, కార్పొరేటర్లు గురువారం ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికీ వెళ్లి పథకాలు, అభివృద్ధిని వివరించారు. మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో మల్లారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్, హరిశంకర్‌రెడ్డి, అనంతరెడ్డి, నవీన్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, మంజుల రవీందర్, శశిరేఖ బుచ్చియాదవ్, నాయకులు, వార్డు కమిటీ సభ్యులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డి గెలుపు కోసం పూజలు

**ఘట్‌కేసర్:** మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని గాయత్రీఆలయంలో బీఆర్ఎస్ శ్రేణులు గురువారం చండీయాగం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు చామకూర భద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి,చైర్మన్ బి.కొండల్‌రెడ్డి,కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.అదేవిధంగా కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి మల్లారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఘట్‌కేసర్ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ మున్సిపాలిటీలోని ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి ఓటు అభ్యర్థించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.

## శామీర్‌పేటలో..

**శామీర్‌పేట:** మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి చామకూర మల్లారెడ్డికి మద్దతుగా శామీర్‌పేటలో బీఆర్ఎస్ నేతలు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.

## మల్లారెడ్డి గెలుపు ఖాయం

**కీసర:** మంత్రి చామకూర మల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేశ్, ఎంపీటీసీ తటాకం నారాయణశర్మలు అన్నారు మండలంలోని పలు గ్రామాల్లో మంత్రికి మద్దతుగా వారు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు బి. శంకర్‌గౌడ్, సుమన్‌బన్నీ, మెట్టు సతీష్, చినింగని బాల్‌రాజ్, పడమటి నర్సింహారెడ్డి,నత్తి భూపాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



చౌదరిగూడలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు



మేడ్చల్ కలెక్టరేట్ : రాంపల్లిలో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కరపత్రాలను అందజేస్తున్న రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ గండి అంజయ్య గౌడ్, నేతలు



ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి మల్లారెడ్డిని గెలిపించాలని కోరుతున్న చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్,మహిళలు